క్లుప్తంగా

బీఎస్పీ సెక్టార్ కమిటీ అధ్యక్షుడిగా నర్సింలు


కమిటీ ఎన్నికలో పాల్గొన్న నాయకులు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం చౌదరిగూడ బీఎస్పీ సెక్టార్ కమిటీ అధ్యక్షుడిగా తూంపల్లి గ్రామానికి చెందిన నర్సింలు ఎన్నికయ్యారు. ఇందులో భాగంగా మండల కమిటీ అధ్యక్షుడు అనంతయ్య నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయిలో బీఎస్పీని బలోపేతం చేయాలని సూచించారు. బీఎస్పీ అధికారంలోకి వస్తేనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బాలయ్య, రాధాకృష్ణ, యాదయ్య, సాయులు, యాదయ్య, నర్సింలు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ మీట్‌కు ముట్పూర్ విద్యార్థి నందిని


బాలికను అభినందిస్తున్న గ్రామస్తులు

కొందుర్గు: బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలో శనివారం నుంచి నిర్వహించనున్న 18వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌కు కొందుర్గు మండలం ముట్పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎరుకల నందిని ఎంపికైనట్లు జీహెచ్ఎం మల్లికార్జునగౌడ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు, పాఠశాల ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ స్వాములుతో పాటు, విద్యార్థిని నందినిని అభినందించారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ


దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న సర్పంచ్ గంధ్ర లక్ష్మమ్మ

కేశంపేట: మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్ గంధ్రలక్ష్మమ్మ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతతను అలవర్చుకోవాలని అన్నారు. భగన్నామ స్మరణతో ముక్తి మార్గం లభిస్తుందని చెప్పారు. ఆలయ నిర్మాణానికి సొంత ఖర్చులతో పనులను చేపట్టడం జరుగుతుందని అన్నారు. సొంత నిధులతో ఆలయాన్ని నిర్మిస్తున్నందుకు గ్రామస్తులు సర్పంచ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొత్తపేట పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్, రమేష్‌గౌడ్, రమాదేవి, జంగారెడ్డి, రమేష్, కుమారస్వామి, రాజు, శ్రీశైలం, నరేష్, నర్సింహ్మ, జంగయ్య, బాలయ్య, సాయిలు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావాలు మెరుగు

ఎమ్మెల్యే కాలె యాదయ్య


టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

శంకర్‌పల్లి: క్రీడలతో యువకుల్లో స్నేహభావాలు పెంపొందుతాయని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మోకిల గ్రామంలోని బీవీఆర్‌ఎస్ గ్రౌండ్‌లో బీఆర్‌ఎస్ పార్టీ మండల బీసీసెల్ అధ్యక్షుడు మన్నె లింగం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓడిన వారు నిరాశ పడకుండా మళ్లీ గెలిచేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. కాగా, క్రికెట్ టోర్నమెంట్ ఇరవై రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. మొదటి బహుమతి ఒక లక్ష, రెండవ బహుమతి యాభైవేల రూపాయల నగదు అందజేయడం జరుగుతుందన్నారు. కాగా, నియోజకవర్గం నుంచి ఇప్పటి వరకు 75జట్లు పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గోపాల్, పాపారావు, గుడిమల్కాపురం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కావలి గోపాల్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫరీద్, నాయకులు ప్రవీణ్‌కుమార్, గోపాల్‌రెడ్డి, నయిం, చంద్రమౌళి పాల్గొన్నారు.

పంచాయతీల్లో డిజిటల్ కీ

- డిజిటల్ సంతకంతో జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు
- అక్రమాలకు చెక్
- దరఖాస్తుదారుల సమయం ఆదా



పెద్దవేడు గ్రామ పంచాయతీ కార్యాలయం

షాబాద్: గ్రామ పంచాయతీ వ్యవస్థ రానున్న రోజుల్లో డిజిటల్‌గా మారనుంది. పంచాయతీ ప్రజలకు అందాల్సిన సేవలను మరింత పారదర్శకంగా అందించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా గ్రామాల్లో జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను డిజిటల్ సంతకంతో అందించేలా పంచాయతీ కార్యదర్శులకు డిజిటల్ కీ సదుపాయాన్ని కల్పించింది. ఇటీవల డిజిటల్ కీలను మండల పంచాయతీ అధికారి 41 గ్రామాల కార్యదర్శులకు అందజేశారు. పంచాయతీల్లో ప్రధానంగా పారిశుద్ధ్యం, ఇంటిపన్నుల వసూళ్లు, హరితహారం, నర్సరీల నిర్వహణ పాటు గ్రామసభల నిర్వహణ తదితర 34 రకాల పనులు కార్యదర్శులు నిర్వహిస్తున్నారు. దీంతో పాటు అదనంగా మరికొన్ని రకాల పనులకు ప్రత్యేకంగా సమయం కేటాయించాల్సి వస్తోంది. దీనితో అధికారులకు పని ఒత్తిడితో పాటు ప్రజలకు సంబంధిత ధ్రువ పత్రాల జారీలో ఆలస్యం అవుతోంది. డిజిటల్ కీలతో చెక్ పడనున్నట్లు జీపీ అధికారులు చెబుతున్నారు. పంచాయతీ స్థాయిలో జారీ చేసే జనన ధ్రువీకరణ పత్రాలు ఇంటి యజమానులు మరణిస్తే వారి పేరున ఉన్న ఇన్సూరెన్స్ క్లెయిమ్స్, వ్యవసాయ భూములు, ఆస్తుల మార్పిడికి అవసరమైన డెత్ సర్టిఫికెట్స్ లాంటి సేవలు వేగంగా అందనున్నాయి.

ఆలస్యం కాకుండా...

గ్రామాల్లో జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ నిరంతరంగా సాగే ప్రక్రియ కావడంతో వివరాలను ఎప్పటికప్పుడు పంచాయతీ రికార్డుల్లో నమోదు చేస్తున్నారు. ధ్రువ పత్రాలు నేరుగా జారీ చేసే విషయంలో కార్యదర్శులు వివిధ కారణాల రీత్యా ఆలస్యం చేస్తున్నారు. కొన్నిసార్లు కార్యదర్శులకు తెలియకుండా కిందిస్థాయి సిబ్బంది మాన్యువల్‌గా ఇస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. దీంతో ఇక నుంచి అలాంటి వాటికి ఫుల్‌స్టాప్ పడనుంది.

అక్రమాలకు తావు లేకుండా..

జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో కొన్నిచోట్ల అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. కొందరు కార్యదర్శుల సంతకాలు ఫోర్జరీ చేస్తున్నట్లు, మరికొన్ని చోట్ల కార్యదర్శులే తప్పుడు ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ధ్రువీకరణ పత్రాలు డిజిటల్ కీ ద్వారానే ఇవ్వడంతో అక్రమాలకు చెక్ పడనుందని అధికారులు గుర్తించి ఈ విధానం అమల్లోకి తీసుకువచ్చినట్లు తెలుస్తోంది. అయితే, ప్రభుత్వం మరిన్ని సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి, మీ–సేవ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రతి గ్రామ పంచాయతీలో ఈ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

ఫోన్‌కు సమాచారం...

డిజిటల్ సంతకాల అమలుతో ధ్రువపత్రాల జారీలో జాప్యానికి తావుండదు. కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. సర్టిఫికెట్ సిద్ధం కాగానే దరఖాస్తుదారు ఫోన్‌కు మెసేజ్ వస్తుంది. దరఖాస్తుదారు మీ–సేవకు వెళ్లి తీసుకుంటే సరిపోతుంది.

ఆన్‌లైన్ ద్వారానే పత్రాలు...



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులకు డిజిటల్ కీ అందజేశాం. ఈ విధానంతో ప్రస్తుతం జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు మాత్రమే జారీ అవుతున్నాయి. ముస్ముందు మరిన్ని సేవలకు ఈ విధానం అమలయ్యే అవకాశం ఉంది.

–అనురాధ, ఎంపీడీఓ, షాబాద్

చెన్నకేశవరెడ్డిని గెలిపించండి

పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్


ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

నందిగామ: రాబోయే టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్ కోరారు. మండల పరిధిలోని మేకగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ కమిషన్‌ను తక్షణమే నియమించాలని ఉపాధ్యాయులకు పీఆర్సీని ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత పీఆర్సీ ఆలస్యంగా ఇవ్వడంతో చాలా మంది ఉపాధ్యాయులు నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త నియామకాలు చేపట్టి విద్యప్రమాణాలను పెంపొందించాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేసేవరకు సంఘం పోరాడుతుందని చెప్పారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు రాఘవేందర్, గౌరవ అధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర్, బసవేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

15న మండల సర్వసభ్య సమావేశం

షాద్‌నగర్‌టౌన్: పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 15న(బుధవారం) మండల సర్వసభ్య సమావేశం జరగనుందని ఎంపీడీఓ వినయ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ ఖాజాఇద్రీస్‌అహ్మద్ అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశం ఉదయం 11గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల కో ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో విధిగా హాజరు కావాలని కోరారు.

'కంటి వెలుగు'తో లబ్ధి

జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రవీందర్ గౌడ్


కంటి పరీక్షలు చేయించుకుంటున్న సర్పంచ్ రవీందర్‌గౌడ్

శంకర్‌పల్లి: ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, మిర్జాగూడ సర్పంచ్ రవీందర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మిర్జాగూడ గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. కంటి వెలుగు శిబిరంలో రోగులకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. 10సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటి వెలుగుతో గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదల కళ్లల్లో వెలుగులు నింపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టంగటూరు ఆరోగ్య కేంద్రం డాక్టర్ సత్యజ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

దుకాణాలు సీజ్ చేస్తాం

మున్సిపల్ కమిషనర్ యూసుఫ్

ఇబ్రహీంపట్నం: పన్నులు సకాలంలో చెల్లించకుంటే దుకాణాలను సీజ్ చేస్తామని ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ హెచ్చరించారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన పన్ను వసూళ్ల స్పెషల్ డ్రైవ్‌లో సిబ్బందితో కలిసి ఆయన పాల్గొన్నారు. పన్నులు చెల్లించకుండా ఏడేళ్లుగా బకాయిపడ్డ ఓ షాపును సీజ్ చేశారు. పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి


పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య

శంకర్‌పల్లి: ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పర్వేద గ్రామంలో నిర్వహించిన సీతారాములు కల్యాణ సహిత, నవగ్రహ, గ్రామనాభి శిరి పునఃప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనితా, ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, శంకర్‌పల్లి ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, గుడిమల్కాపురం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, చేవెళ్ల, శంకర్‌పల్లి మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, గోపాల్, మండల బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళితుడిపై దాడి.. చర్యలకు డిమాండ్


పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టిన బీఎస్పీ, దళిత సంఘాల నాయకులు

కేశంపేట: దళితుడిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ, డీఎస్పీ, దళిత సంఘాల నాయకులు శుక్రవారం కేశంపేట పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దుబ్బజంగయ్య అనే దళితుడు ఇంటి పక్క వారితో జరిగిన గొడవ విషయంలో పోలీస్‌స్టేషన్‌కు వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన సంబరాజు పద్మనాభరావుఅలియాస్ శేఖర్‌పంతులు జంగయ్యను దుర్భాషలాడుతూ పోలీసుల ఎదురుగానే కాలితో తన్నారని ఆరోపించారు. దళితుడిపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోకుండా పోలీసులు దళితుడిని కేసులో ఇరికించేందుకు కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో దళితుడికి ఒక న్యాయం, అధికార పార్టీ నాయకుడికి ఒక న్యాయమా అని ప్రశ్నించారు. దళితుడిపై దాడి చేసిన వ్యక్తిపై వెంటనే ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని , లేని యెడల జరిగే పరిణామాలను పోలీసులే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు లింగం, నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్, డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాకేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సురేష్, హరికుమార్, శివ, రమేష్ భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వార్షిక బ్రహ్మోత్సవాలు

- ఆలయంలో అమ్మవారికి పుష్పార్చన
- పూజల్లో పాల్గొన్న మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు


చేవెళ్ల మండలకేంద్రంలోని కొనగట్టు శివాలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు


పుష్పార్చన పూజలందుకున్న అమ్మవారు

చేవెళ్ల: మండలకేంద్రంలో ఉన్న కొనగట్టు భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలు మూడవ రోజు ఘనంగా ముగిశాయి. శుక్రవారం బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, భజనలు నిర్వహించారు. ఉదయం నుంచి రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన, అమ్మవారికి సహస్ర పుష్పార్చన, రుద్ర హోమం, పూర్ణాహుతి, మంగళహారతులు, అన్నదానం, తీర్థ పసాదాలు, ఆశీర్వాదం, రాత్రి భజన కార్యక్రమాలు కొనసాగాయి. ముగింపు పూజల్లో భాగంగా ఉదయం శివాలయంలో అభిషేక పూజలు, హోమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు. చివరి రోజున ఆలయంలో జరిగిన పూజల్లో ఎంపీపీ ఎం. విజయలక్ష్మి జెడ్పీటీసీ ఎం. మాలతి, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ, పీఏసీఎస్ చైర్మన్ డి. వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు సత్యనారాయణరెడ్డి, వీరేందర్‌రెడ్డి, ఆగిరెడ్డి, మాల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, మల్లేశ్, మహేశ్వర్‌రెడ్డి, ఆలయ పౌండర్‌లు ఎస్. వసంతం, మానిక్యప్రభు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన రోడ్డు నిర్మాణంతో సమస్యలు దూరం

జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్


రోడ్డును ప్రారంభిస్తున్న గణేష్, వెంకట్‌రెడ్డి

నందిగామ: మండల కేంద్రమైన నందిగామ ముఖద్వారంలో నూతనంగా నిర్మించిన రోడ్డుతో మండల ప్రజలు గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు దూరమ య్యాయని జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు. నందిగామలో పాత జాతీయ రహదారి నుంచి గ్రామంలోకి వెళ్లే మార్గంలో అంబేడ్కర్ విగ్రహం సమీపంలో ఇటీవల పూర్తి చేసిన రోడ్డును సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ వెంకట్‌రెడ్డితో కలిసి జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలోకి వెళ్లేందుకు ప్రజలు గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు రోడ్డు ఏర్పాటుతో పరిష్కారమయ్యాయని చెప్పారు. నూతన రోడ్డు నిర్మాణానికి గాను ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో పాటు స్థానిక సర్పంచ్ వెంకట్ రెడ్డి చేసిన కృషి చాలా గొప్పదని కొనియాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్, గ్రామస్తులు ఈశ్వర్ యాదవ్, నవీన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, సంజీవ, సురేష్, కృష్ణయ్య, గుండు బావి శ్రీనివాస్ రెడ్డి, రాజీవ్ రెడ్డి, పెంటయ్య, ఆశీర్వాదం, గోపాల్, శ్రీకాంత్, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలను తొలగించాలని వినతి


పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

షాద్‌నగర్‌రూరల్: ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కొండన్నగూడ గ్రామంలోని ముఖ్యకూడలిలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి అడ్డుగా ఉన్న బీఆర్‌ఎస్ ఫ్లెక్సీలను తొలగించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని ముఖ్యకూడలిలో సంక్రాంతి పండుగ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహం కనిపించకుండా అడ్డంగా ఫ్లెక్సీని ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఫ్లెక్సీ ఏర్పాటు చేసి సుమారు నెలరోజులు కావస్తున్నా ఇంకా తొలగించలేదని చెప్పారు. ఇందిరాగాంధీ విగ్రహానికి అడ్డుగా ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ పార్టీ ఫ్లెక్సీని తొలగించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కాటసుధీర్, మండల అధ్యక్షుడు మహేష్‌గౌడ్, జిల్లా కార్యదర్శి వంశీ, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ యాదవ్, కార్యదర్శి ఉదయ్‌గౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు జిజోజాన్సన్, కేశంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివగౌడ్, కొందుర్గు మండల అధ్యక్షుడు శ్రీకాంత్, దర్శన్, నిస్సార్, అభి, ఆదర్శ్, రవీందర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలి



కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవీ మోహన్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాశ్

షాబాద్: ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టడంతో పాటు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ ఎంవీ మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ స్ట్రీట్ కార్నర్, పోలింగ్ బూత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ బూత్‌లా, శక్తికేంద్రాల పని తీరుని అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజుల్లో 11 వేల సభలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ఇచ్చిన హామీలను మరిచి అన్ని వర్గాల వారిని మోసం చేస్తున్న బీఆర్‌ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి వస్తే ఏం చేస్తుందో ప్రజలకు వివరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, అసెంబ్లీ ఇంచార్జీ ప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కిరణ్, చేవెళ్ల అధ్యక్షుడు పాండురంగారెడ్డి, శంకర్‌పల్లి బఅధ్యక్షుడు రాములు, బీర్ల సురేశ్, రాష్ట్ర స్వచ్ఛ భారత్ సెల్ కన్వీనర్ రాము, ప్రధాన కార్యదర్శులు సురేశ్, హరీష్, యువమోర్చా జిల్లా కార్యదర్శి మహేందర్ తదితరులున్నారు.

ఝురాసంఘం ఆలయానికి పాదయాత్రగా..


పాదయాత్రలో శివప్రసాద్‌తో పాటు నడుస్తున్న గ్రామస్తులు

చేవెళ్ల: మండలంలోని ఊరేళ్ల గ్రామం నుంచి సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని ఝురాసంఘం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం వరకు వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ పాదయాత్రను ప్రారంభించారు. శుక్రవారం ఉదయం ఊరేళ్ల గ్రామంలోని శివాలయం. హనుమాన్ దేవాలయం వద్ద పూజలు చేసి గ్రామస్తులు, శివమాలధరించిన స్వాములతో కలిసి ఆయన ఈ పాదయాత్రను ప్రారంభించారు. ఆయన పాదయాత్రకు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, ప్రజలు స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ.. శ్రీశైలం తరహాలో ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రం ఝురాసంఘం అని తెలిపారు. ప్రతి ఏడాది ఝురాసంఘం పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం జరుగుతుందని అన్నారు. అయితే, ఈ ఏడాది పాదయాత్రగా వెళ్లాలని నిర్ణయించుకొని బయలుదేరినట్లు తెలిపారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలని శివుని కరుణ మాపై ఉండాలి ఈ పాదయాత్ర చేస్తున్నట్లు చెప్పారు.

అలాగే, తనతో పాటు వంద మంది శివభక్తులు ముందుకు వచ్చి నడుస్తున్నారని చెప్పారు. ఈ పాదయాత్రను సురేష్ గురుస్వామి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఈపాదయాత్రకు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

చిల్కూరు గురుకుల విద్యార్థుల ప్రతిభ


బి. రాజ్‌కుమార్


బి. వినయ్‌కుమార్


జె.రాముడు

మొయినాబాద్: మండలంలోని చిల్కురు గురుకుల విద్యార్థులు జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాల పేరు నిలబెట్టారని కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఆయన జేఈఈ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి రెండవ ఫేస్‌లో కూడా మరింత ప్రతిభ చూపాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో చిల్కురు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు 20 మంది అడ్వాన్స్ పరీక్షలకు అర్హత సాధించినట్లు చెప్పారు. పాఠశాల నుంచి మొత్తం 31 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 20 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు చెప్పారు. ఇందులో 8 మంది విద్యార్థులకు 80శాతం పైగా మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు చెప్పారు. వీరిలో బి. రాజ్‌కుమార్ 86.8, బి. వినయ్‌కుమార్ 85.9, జె. రాముడు 85.8, సీహెచ్ సందీప్ 85.3, డి. ప్రేమ్‌కుమార్ 84.7, వై. దుర్గా ప్రసాద్ 80.2, డి. యశ్వంత్, అనిల్‌లు 80శాతం మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థును ప్రత్యేకంగా అభినందించారు. వీరంత రాబోయే రెండవ ఫేస్‌లో మరింత మంది విద్యార్థులు అర్హత సాధించాలని ఆకాంక్షించారు. తమ కళాశాల విద్యార్థులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు.

ఆర్థికసాయం అందజేత

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామ పరిధిలోని గేటుతండాకు చెందిన జగదీశ్ నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ఓవైసీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, పంతునాయక్.. జగదీశ్‌ను పరామర్శించారు. ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.8వేలను వారు బాధితుడికి అందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రవి, తావుర్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.